





ఆదివారం 26-4-2026 పేజీలు : 8

3 లో..

# అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

64 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో 597 కళ్యాణ లక్ష్మి, 50 షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా సమస్యల పరిష్కారానికకే ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

మెదక్ నర్సాపూర్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 25 :

ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా నర్సాపూర్ వెల్దుర్తి రోడ్ లో ఉన్న సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రివర్యు లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సంబంధిత...

2 లో..

## నిరుపేదలకు ఆసరాగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బిల్లులు సకాలంలో అందించాలి

- హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాల పురోగతి, పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా 4లో...

## ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కల్హే ర్. 25.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని కృష్ణాపూర్. మార్డి. కేంద్రాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏసంగి వరి పంట కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్. పి సంజీవరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ముందుందని కావున ప్రత్యేక రైతులు కష్టపడి పండించిన పండించిన వరి..

మిగతా 2లో...

# వరి కొనుగోలు ధాన్యం సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



**కల్హే ర్. 25.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని కృష్ణాపూర్. మార్డి. కేంద్రాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏసంగి వరి పంట కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్. పి సంజీవరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ముందుందని కావున ప్రత్యేక రైతులు కష్టపడి పండించిన పండించిన వరి ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని ఉపయోగించుకొని ఐకెపి సెంటర్ లోనే అమ్ముకోవాలని ఎవరో డబ్బులుఎక్కువ ఇస్తారని ఆశపడి దళారులకు అమ్మడం మంచిది కాదని.అమ్మిన వారం రోజుల్లోనే నీ వారి యొక్క రూపాయలన్న అకౌంట్ లో పడతాయని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వెనువెంటనే వారికి ఇన్ని బస్తాలను అందించాలని తూకంలో సరైన విధానం పాటించి ఎటువంటి లేకుండా పూర్తి ఇబ్బందిసహాయ సహకారాలు అందించాలని సిబ్బందిని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రత్యేకంగా వారికి సన్మానం చేయడం జరిగింది నూతన సర్పంచ్ గా ఎన్నికైన వారు తమ గ్రామాల అభివృద్ధి కొరకు పాటుపడాలని తెలిపారు.అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆసరాగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణి

## మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్





**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కొల్చారం మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వెంకటస్వామి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజి రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సమక్షంలో మంజూరైన 61 మంది లబ్ధిదారులకు చెక్కులను కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సాయి కృష్ణ గార్డెన్ నర్సాపూర్ లో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పెద్ద మొత్తంలో 61 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇట్టి మంజూరుకు సహకరించిన నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నిరుపేదలు పెళ్లి చేసుకున్నట్టయితే తల్లి గారికి కొంత చేయూత లాగా సహాయం చేయాలని ఉద్దేశంతో ఒక లక్ష రూపాయల 16 రూపాయలు అందించడ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్చార్జ్ రాజిరెడ్డి కి సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి , కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ చిన్నగన్పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ వెంకట్ గౌడ్ రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ కాంగ్రెస్ పార్టీ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొంద కృష్ణ చిన్న గణపురం అధ్యక్షులు అశోక్ అప్పాజీ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహీజ్. రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు ఉప సర్పంచ్ నాయిని నర్సింలు . రంగంపేట గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు వెంకట్ గౌడ్. అధికారులు తహసీల్దార్ శ్రీనివాసచారి,డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ స్వర్ణలత, జిపిఓస్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కొత్త వెలుగు.. రేవంత్‌కు పాలాభిషేకం

## నర్సాపూర్ డిపో వద్ద టపాసులు కాల్చి సంబరాలు



**నర్సాపూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** దశాబ్దాల పోరాటం ఫలించి.. ఆర్టీసీ కార్మికుల కల సాకారమైంది! సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూనే, 11 శాతం పీఆర్సీ ప్రకటించడంపై కార్మిక లోకం 'జయహో' అంటోంది. శనివారం నర్సాపూర్ డిపో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. జేఏసీ ఛైర్మన్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా ఆర్టీసీ కార్మికులు ఎదురుచూస్తున్న కలను నిజం చేసిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనన్నారు. "విలీనంతో మాకు ఉద్యోగ భద్రత లభించడమే కాకుండా, 11 శాతం పీఆర్సీ అమలు చేయడం వల్ల కార్మిక కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నిండాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. జేఏసీ కన్వీనర్ అశ్వక్ హైమద్, ఏడీసీ రాంప్రసాద్ గౌడ్, నాగరాజు గౌడ్, గోపాల్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అన్నదమ్ముల మధ్య అగాధం సృష్టిస్తే ఊరుకునేది లేదు





**రామచంద్రపురం:** రవాణా శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఆటో అన్నదమ్ముల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. అవి తాత్కాలికమే. మేమంతా పొట్ట చేత్తో పట్టుకొని రోజువారి కూలి మీద ఆధారపడి బతుకుతున్న ఆటో కన్నబిడ్డలం, అన్నదమ్ములం. పటాన్ చెరు నియోజకవర్గంలోని జిఎంఆర్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు) మాట్లాడుతూ హైదరాబాదు ఆటోలు వేరని, జిల్లాల ఆటోలు వేరని హైదరాబాదుకు వేరే ఆటోలు రావద్దని విభేదాలు సృష్టిస్తున్న ప్రభుత్వంపై రవాణా శాఖ పెద్దలపై మండిపడ్డారు. ప్రజలకు ఏ సమయంలో ఏ ఆపద వస్తుందో తెలియదని అప్పటికప్పుడు ఆటోలు కావాలంటే ఏ ప్రాంతానికయినా ప్రజల అవసరం కోసం వెళ్లవలసి వస్తుందని ఇప్పటికైనా తమ తప్పుడు విధానాలు మానుకోని ఆటో కార్మికులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని తక్షణమే ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దస్తగిరి డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఖాదర్, నర్సింలు గౌడ్, అక్బర్, జియా, రఫీ, ఇస్మాయిల్, మోయిన్, రఫీక్, శ్రీనివాస్, దాన్, రాజు నాయక్, మోహన్ నాయక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠంను సందర్శించిన మంత్రి దామోదర

**మఠం అభివృద్ధికి తన వంతు సాయసాకారాలు అందిస్తానన్న మంత్రి**

**పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన సర్పంచ్ల ఫోరం పర్వీన్ చోటు మియా**



**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 25):** తెలంగాణ ఏకైక బ్రహ్మంగారి మఠంగా విరాజిల్లుతున్న రేగోడ్ మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మఠం, శరభాంక లింగమయ్య గార్ల మఠం 76వ ఆరాధన ఆరాధన మహోత్సవాల్లో తెలంగాణ హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మంత్రి స్వయంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇక్కడే 600 ఏళ్ల చరిత్ర కలిగిన శరభాంక లింగమయ్య గార్ల మఠం నిజ సమాధిని దర్శించుకుని విశిష్టతను పూజారి శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మఠం అభివృద్ధికి తను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ఉత్సవాల నిర్వహణకు కావలసిన అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకురావాలని మఠం కమిటీ అధ్యక్షునికి తెలిపారు. అనంతరం సింగర్ మహేష్ ముదిరాజ్ రచించి పాడిన బ్రహ్మంగారి జాతర పాటను మంత్రి విడుదల చేశారు. అనంతరం రేగోడ్ మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా రెవెన్యూ మరియు వైద్య సిబ్బందితో విడివిడిగా సమీక్షించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, పిసిసి మున్నూరు కిషన్, మండల పార్టీ ప్రెసిడెంట్ దిగంబర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నే విజయభాస్కర్, రాజేందర్ పాటిల్ ,మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్, మాజీ కోఆప్షన్ చోటు మియా , పోలీస్ కృష్ణ,వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా, ఎంఏ పాజిల్ , పుట్టి దుర్గయ్య, బర్గారెడ్డి హైటెక్ రామ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణం కమనీయం
## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
పెద్ద శంకరంపేట పట్టణంలోని శ్రీ గోదా సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త విధానంలో కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయం ఆవరణం పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు తెల్లవారుజామున నుంచే ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ధర్మకర్త విగ్రం మంజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఏఐఎఫ్టీపి రాష్ట్ర ఇంచార్జీ గా రామరాజు విఠల్

**మెదక్ ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 25 :**
అఖిల భారత పన్ను ప్రాక్టీషనర్ల సమాఖ్య(ఏఐఎఫ్టీపి)రాష్ట్ర ఇంచార్జీ గా ప్రముఖ న్యాయవాది రామరాజు విఠల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెదక్ పట్టణంలోని బ్రాహ్మణ వీధి కి చెందిన రామరాజు విఠల్ ను శనివారం బెంగుళూరు గ్రీన్ పార్క్ ఆర్గానిక్ హోటల్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దక్షిణ భారత విభాగానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీగా ఉన్న చైర్మన్ డి. ఎం. భట్టాడ్ సభ్యుల ఏకగ్రీవంతో నియమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టీపి జాతీయ అధ్యక్షుడు సి.ఏ. ఎస్. వెంకట రమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విఠల్ కు సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రహ్మణ్య కుడ్లు, కోశాధికారి విజయన్, తెలంగాణ సంయుక్త కార్యదర్శి నగేష్ రంగి తదితరులతో పాటు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

**64 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో 597 కళ్యాణ లక్ష్మి, 50 షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

**భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మెదక్ నర్సాపూర్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 25 :**
ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా నర్సాపూర్ వెల్దుర్తి రోడ్ లో ఉన్న సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రివర్య లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాధికారులతో కలిసి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంజిల్లాలోపటిష్టంగా నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లుల సమస్యలపై తొందరలో ప్రత్యేక సమావేశం ద్వారా చర్యలు చేపడతామన్నారు. ప్రజలందరూ సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉద్దేశంతో 9,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రైతులకు సన్న వడ్ల పండించిన వారికి 500 రూపాయల బోనస్ మంజూరు చేయడంతో పాటు రైతు రుణమాఫీ పథకం ద్వారా వారికి ఆర్థిక చేయూతన అందిస్తున్నామన్నారు. అలాగే ఆర్టీసీ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కోసం 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారి డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అని అన్నారు ప్రస్తుత రోజుల్లో అమ్మాయిలు బాగా చదువుకుని అన్ని రంగాలు రాణిస్తున్నారని చెప్పారు. ఈ పథకాన్ని నర్సాపూర్ నియోజకవర్గంలో పటిష్టంగా అమలు పరచాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రజలకు చేరువ చేయడానికి జిల్లాలో సమర్థవంతంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టడం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పాలనాప రంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవిమున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి,నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డిసంబంధిత ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు- పేదలు సొంతింటిలో ఆత్మగౌరవం తో బతకాలి**

**అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**ప్రజా జ్యోతి రేగోడు (ఏప్రిల్ 25):**
ఇందిరమ్మ ఇల్లు అనేది అర్హులైన పేదింటి కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని మంత్రి దామోదర అన్నారు. రేగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడు అందోల్ మహేష్ కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కల ను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, మెదక్ జిల్లా పిసిసి ఉపాధ్యక్షులు మన్నె విజయభాస్కర్ , మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్ , సంగమేశ్వర్, సర్పంచ్ పర్వీన్ చోటు మియా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిదిరే కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా, ఎంప పాటిల్ పిర్యా నాయక్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చెన్నయ్ గారి ఉపేంద్ర,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకట్ స్వామికి వినతి పత్రం అందించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్25:** రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ అందించారు. శనివారం నర్సాపూర్ సాయి కృష్ణ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ముఖ్య అతిథి హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామికి



జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఇందిరమ్మ ఇండ్లు, సామూహిక భవనం, సిసి రోడ్లు మురికి కాలువలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వార్డ్ మెంబర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరాములు అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 25:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలు శనివారం నారాయణఖేడ్ పట్టణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై, మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ల్.. జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న వెంకటరాములు గురువారం ఉదయం నారాయణఖేడ్ నుండి జహీరాబాద్కు బైక్పై వెళ్తుండగా, న్యాల్కల్ మండలం చాల్కి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.గాయపడిన వెంకటరాములను చికిత్స కోసం కొండాపూర్లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు.జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ వెంకటరాములకు కుటుంబానికి అండగా ఉంటుందని,



రావలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఎస్ఐ కాశీనాథ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బిల్లులు సకాలంలో అందించాలి

## -హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాల పురోగతి, పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ



సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో హౌసింగ్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని అధికారులకు సూచించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూసి, బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెళ్ళికానుకగా పట్టుచీర, రూ.6వేలు అందజేసిన సర్పంచ్ సునీత మహిపాల్

**అందోలు, ఎప్రిల్25, (ప్రజాజ్యోతి):** సర్పంచ్ సునిత మహిపాల్ గ్రామ ఆడబిడ్డ పెళ్లి సందర్భంగా కానుకగా రూ.6వేలతో పాటు పట్టు చీర అందజేసారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామానికి చెందిన మంగళి శివనీల కీ.శే కిష్టయ్య ల కూతురు శ్వేత పెళ్ళి సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్ పార్టీ నాయకులతో కలిసి శనివారం పెళ్లి కానుకను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్ మాట్లాడుతూ.. గ్రామంలో ఆడబిడ్డ పెళ్లి జరిగితే పెళ్లి కానుక అందజేస్తామని గతంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తాము హామీ ఇచ్చామని, ఆ హామీ మేరకు గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్ళ సందర్భంగా



పట్టుచీర తో పాటు రూ. 6వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆడ బిడ్డ పెళ్లి సందర్భంగా ఎన్నో ఖర్చులు ఉంటాయని తమ వంతుగా పట్టు చీర కట్నం అందజేయడం తమ అదృష్టగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అందోలు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్, పార్టీ నాయకులు వీరన్న, రమేష్ గౌడ్, ప్రభు, మోహన్, దుర్గయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, దుర్గన్న, మహేష్, దస్తన్న, లచ్చయ్య, ఉమాపతి, శంకర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఫలహార బండ్ల ప్రదర్శన

## ఆకట్టుకున్న చౌదర్పల్లి పలహార బండి



**ప్రజా జ్యోతి రేగోడు (ఏప్రిల్ 25 ):** మండల కేంద్రమైన రేగోడులో గత నాలుగు రోజులుగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శరభాంక లింగమయ్య స్వాముల వారి 76వ వార్షికోత్సవాల సందర్భంగా జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ నవమి నాడు శరభాంక లింగమయ్య మహా స్వాముల వారికి ఫలహార బండ్ల కార్యక్రమం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. వైశాఖ శుద్ధ దశమినాడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మహా నైవేద్య కార్యక్రమం నిర్వహించడం తేదీ 27 నాడు కుస్తీ పోటీలు పోలేరమ్మకు బోనాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు శివకుమార్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమం లో రేగోడు గ్రామ సర్పంచ్ పర్వీన్ చోటు మియా, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, ఎంఏ పాజిల్ ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కల్లేటి రాధా కిషన్ గుప్త, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# ఘనంగా రేవణ సిద్ధేశ్వర జయంతి



**జహీరాబాద్, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండలంలోని ఈద్దులపల్లి గ్రామ శివారులో వెలసిన జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి జయంతోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. శనివారం అంకురార్పణ, ధ్వజా రోహణం, విఘ్నేశ్వర పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, శిఖర పూజ నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం నైవేద్యం, హారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో ఈద్దులపల్లి, ఝరాసంగం, మేదపల్లి, దేవరంపల్లి, గినియార్ పల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మాతృశ్రీ మఠం శివలీలమ్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బసవ రాజ్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య పాటిల్, పాండు, నాగరాజు, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా అంతం మనతోనే

**కురవి,ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** కురవి మండల కేంద్రంలోని డబ్ల్యూహెచ్వో పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పని చేద్దామని కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి బస్టాండ్ నుండి గుడిసెంటర్ వరకు మండల ఆశా వర్కర్లు తో ప్రజలకు తెలియపరుస్తూ ర్యాలీ ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ...మలేరియా నిర్మలకు కలిసి పనిచేద్దామని దోమలు పుట్టకుండా...కుట్టకుండా చూసుకుందామని ప్రజలకు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు.

